

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

May 2021

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 23 | పేజీలు : 4


## జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకింగ్ సాధించాలి

### ప్రిన్సిపాల్స్‌తో సమావేశమైన వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, మే**; ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో మెరుగైన స్థానాన్ని పదిలపరచుకునే దిశగా సమిష్టిగా కృషిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసా దరెడ్డి సూచించారు. శనివారం ఉదయం ఆయన పాలక మండలి సమావేశ మందిరంలో ఏయూ ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సాధనకు చేపట్టాల్సిన చర్యలు, విధానాలపై ప్రిన్సిపాల్స్‌కు దిశానిర్ధేశం చేశారు. విశ్వవిద్యాలయంలో అందిస్తున్న పీజీ కోర్సుల్లో నాణ్యత ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యత పెంచడం, పరిశోధన పత్రాలను అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించడం, పేటెంట్‌లు సాధించడం ఎంతో ఆవశ్యకమన్నారు. ఈ దిశగా ఆలోచన చేస్తూ పనిచేయాలని సూచించారు. ఓషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా, వర్క్‌లోడ్ అసెస్‌మెంట్, బోధన సిబ్బంది అవసరాలను గుర్తించాలని, దీనికి సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వానికి అందించాలన్నారు. విభాగాల నుంచి వచ్చిన సమాచారాన్ని ప్రిన్సిపాల్స్ పరిశీలించాలని, ఖచ్చితమైన సమగ్ర వివరాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఏయూ ప్రగతిలో పరిశ్రమల భాగస్వామ్యం కీలకం

**ఏయూన్యూస్, మే**;
ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతిలో పరిశ్రమల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. మంగ ళవారం తన కార్యాలయంలో ఎల్ అండ్ టీ సంస్థ ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. వర్సిటీలో జరుగుతున్న ప్రగతి, పరిశోధనలు, ఇం క్యుబేషన్, ఇన్నోవేషన్ రంగాలకు తాము అం దిస్తున్న ప్రోత్సాహాన్ని వీసీ వివరించారు. రాంబిల్లి ఎల్ అండ్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వి.ఆర్.కె రాజు, ఎస్బీసీ పూర్వ ప్రాజెక్టు మేనేజర్ ప్రభాకర్, ఏయూ పాలక మండలి సభ్యులు కె.వి.ఎస్ ఆంజేయ వర్మ పాల్గొన్నారు. విశ్వవిద్యాలయానికి తమ సంస్థ సామాజిక బాధ్యతగా అవసరమైన సహకారాన్ని అందిస్తాను అని ఎల్ అండ్ టి సంస్థ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను వర్సిటీ తరఫున వేసి సత్కరించారు.




# విదేశీ విద్యార్థులకు వాక్సినేషన్‌పై హర్షం

## ఎంపీ విజయసాయి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు





**ఏయూన్యూస్, మే**; ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యశిస్తున్న వందలాది మంది విదేశీ విద్యార్థులకు సోమవారం కోవిడ్ వాక్సినేషన్ వేసారు. ప్రభుత్వం విదేశీ విద్యార్థులకు ప్రత్యేకంగా వాక్సినేషన్ ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవపట్ల వీరు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి, రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయి రెడ్డిలకు వీరు కృతజ్ఞతలు తెలియజేశారు. కోవిడ్ విజృంభిస్తున్న సమయంలో వాక్సిన్‌కోసం తాము ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. విశ్వవిద్యాలయంలో తమకోసం ప్రత్యేకంగా వాక్సికేషన్ ప్రక్రియ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎంతో మేలు చేసిందన్నారు. గతంలో పలుమార్లు తాము వాక్సినేషన్ కోసం ఆసుపత్రులకు తిరిగామని, వయసు సరిపోకపోవడంతో తమకు వాక్సినేషన్ చేయడానికి వారు నిరాకరించారన్నారు. వర్సిటీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి తమకు వాక్సినేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం, వర్సిటీ ప్రతిపాదనకు ప్రభుత్వం సైతం సానుకూలగా స్పందిస్తూ తమకు ప్రత్యేకంగా వాక్సినేషన్ ఇవ్వడం పట్ల విదేశీ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వర్సిటీలో 42 దేశాలకు చెందిన 600 మందికి పైగా విద్యార్థులు వర్సిటీలో ఉంటున్నారు. తొలిరోజు వీరిలో 300 మందికిపైగా విద్యార్థులు వాక్సినేషన్ చేసుకున్నారు. వాక్సినేషన్ ప్రక్రియను వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సోమవారం మధ్యాహ్నం పరిశీలించారు. మధ్యాహ్నం ఏయూ సెక్యూరిటీ, శానిటరీ ఉద్యోగులకు వాక్సినేషన్ జరిపారు. మంగళవారం ఉదయం హాస్టల్ ఉద్యోగులకు, బోధనేతర ఉద్యోగులకు వాక్సినేషన్ వేస్తామన్నారు. వాక్సినేషన్ ప్రక్రియను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పర్యవేక్షించారు. ఉద్యోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎంపి వి.విజయసాయి రెడ్డి చొరవతో వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వాక్సినేషన్ కార్యక్రమాన్ని జోన్ 3 వైద్యాధికారి డాక్టర్ రబియా పర్వీన్, దీపక్ సుకావన్‌ను పర్యవేక్షించారు. ఏయూ వైద్యులు డాక్టర్ కె.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ బాలక్రిష్ణ, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, చీఫ్ వార్డెన్ ఆచార్య పాల్ డగ్లస్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు స్థాయిలో ఏయూలో వాక్సినేషన్

**ఏయూన్యూస్, మే;** కోవిడ్ వాక్సినేషన్ ప్రక్రియలో రికార్డు సృష్టించారు. మంగళవారం ఒక్క రోజు ఏయూలో జరిగిన వాక్సినేషన్‌లో 990 మందికి వాక్సీన్ అందించారు. సోమవారం 670 మందికి వాక్సినేషన్ అందించగా, మంగళవారం మరింత ఎక్కువ మందికి దీనిని చేరువ చేశారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అందించిన ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేసినట్లు జోన్ 3 వైద్యాధికారి డాక్టర్ రబియా పర్వీన్ తెలిపారు. వర్సిటీ అధికారులు అందించిన సహకారం, తోడ్పాటు, ప్రత్యేక చర్యలతో ఇది సాధ్యపడిందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ ఏయూలో ప్రత్యేక వాక్సినేషన్ ప్రక్రియను చేపట్టడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి, ఎంపీ వి.విజయసాయి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వాక్సినేషన్ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, దీపక్ సుకావన్‌లు పర్యవేక్షించారు. ఏయూ వైద్యులు డాక్టర్ కె.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొన్న వీసీ



**ఏయూన్యూస్, మే;**

రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న 'జగనన్న విద్యా దీవెన' క్రింద ఫీజు రియింబర్స్‌మెంట్ నిధుల విడుదల కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో 2020-21 విద్యా సంవత్సరానికి మెదటి విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ నగదును ఆన్‌లైన్‌లో కంప్యూటర్ స్విచ్ నొక్కి లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేశారు. విశాఖ కలెక్టరేట్ నుంచి జరిగిన వీడియో సమావేశంలో కలెక్టర్ వి.వినయ్ చంద్‌తో కలసి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం కారణంగా విద్యకు దూరం కారాదనే లక్ష్యంతో అర్హులైన అందరికీ జగనన్న విద్యా దీవెన అందింస్తున్నారన్నారు. తద్వారా ప్రతీ కుటుంబం నుంచి ఉన్నత విద్యావంతులు రావడం జరుగుతుందన్నారు.



# వర్సిటీని సందర్శించిన ఎమ్మెల్యే కళావతి

**ఏయూన్యూస్, మే;** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని పాలకొండ శాసన సభ్యురాలు విశ్వాసరాయి కళావతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. విశ్వవిద్యాలయంలొ విద్యార్థుల ప్రగతి, ఉపాధి అవకాశాలపై చర్చించారు. అనంతరం వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి ఎమ్మెల్యే కళావతికి విశ్వవిద్యాలయ ప్రగతి, అభివృద్ధిని వీసీ ప్రసాద రెడ్డి వివరించారు. ప్రస్తుత ఆధునిక, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. వర్సిటీలో పారిశ్రామిక అనుసంధానం, స్టార్టప్ సెంటర్‌ల నిర్మాణాన్ని వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. దీంతో పాటు పారిశ్రామిక అనుసంధానికి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కళావతిని వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏయూ అధికారులు పాల్గొన్నారు.

# ఏయూ మాజీ రెక్టార్ జగన్నాధ రాజు మృతి

## సంతాపం తెలిపిన వర్సిటీ అధికారులు

**ఏయూన్యూస్, మే;** ఆంధ్రవిశ్వవిద్యాలయం తొలి రెక్టార్ ఆచార్య జి.జె.వి జగన్నాధ రాజుమృతి పట్ల ఏయూ అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. ఈనెల 13న మృతిచెందిన ఆచార్య జగన్నాధ రాజు రాష్ట్ర ఉన్నత విద్యమండలి తొలి ఉపాధ్యక్షునిగా, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం ఉపకులపతిగా నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడియేషన్ వ్యవస్థాపక చైర్మన్‌గా గతంలో ఆయన విభిన్న పదవులను సమర్ధవంతంగా నిర్వహించారు. ఆచార్య జగన్నాధ రాజు మృతికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మంచి విద్యావేత్తను కోల్పోవడం విచారకరమన్నారు. ఆచార్య జగన్నాధ రాజు మృతికి ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రముఖ శిల్పకారులు రవిశంకర్ పట్నాయక్ అస్థమయం

## సంతాపం తెలిపిన వర్సిటీ అధికారులు

**ఏయూన్యూస్, మే;** ఆంధ్రవిశ్వవిద్యాలయం చిత్రకళా విభాగం ఆచార్యులు సి.రవి శంకర్ పట్నాయక్ గురువారం రాత్రి పరమపదించారు. గుండెపోటుతో ఆయన మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయన ప్రస్తుతం ఏయూ చిత్రకళా విభాగంలో ఆచార్యునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన చిత్రకళా విభాగాధిపతిగా సేవలు అందించారు. విశ్వవిద్యాలయంలో నెలకొల్పిన పలు విగ్రహాలు ఆయన తీర్చిదిద్దినవే కావడం గమనార్హం. దేశ వ్యాప్తంగా ప్రముఖ శిల్పకారుల్లో ఆచార్య రవి శంకర్ పట్నాయక్ ఒకరు. దేశ వ్యాప్తంగా విభిన్న లోహాలతో విగ్రహాలను తయారు చేయడంలో ఆయన సిద్ద హస్తులు, ఆయన మృతిపట్ల ఏయూ ఆర్ట్స్,కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ఆచార్య పట్నాయక్ మృతి విశ్వవిద్యాలయానికి, కళా రంగానికి తీరని లోటన్నారు. ఆచార్య రవిశంకర్ పట్నాయక్ తండ్రి సి.ఎస్.ఎన్ పట్నాయక్ సైతం ప్రముఖ చిత్రకారులే. ఆచార్య పట్నాయక్ మృతికి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, రెక్టార్ ఆచార్య కె.సమత, చిత్రకళా విభాగం ఆచార్యులు సంతాపం తెలిపారు. రవిశంకర్ పట్నాయక్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# అవగాహనతో కరోనాకు అడ్డుకట్ట వేస్తున్నాం

## గవర్నర్‌కు వివరించిన వీసీ ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, మే;** నగర ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ కరోనాను కట్టడి చేసే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పనిచేస్తోందని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో వర్చువల్ విధానంలో నిర్వహించిన 'క్రియేటింగ్ అవేర్‌నెస్ ఇన్ పబ్లిక్ ఎబౌట్ కోవిడ్ 19, ఎప్రొప్రియేట్ బిహేవియర్'లో వీసీ ప్రసాద రెడ్డి దృశ్యశ్రవణ మాధ్యమం(వర్చువల్) విధానంలో పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయం పరంగా చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను వర్సిటీ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరి చందన్‌కు విరవించారు. విశ్వవిద్యాలయంలో కరోనా నియంత్రణకు, కట్టడికి అవలంభించిన విధానాలను తెలియజేశారు.
యూనిసెఫ్‌తో చేసుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా 'రిస్క్ కమ్యూనికేషన్-కమూన్యనిటీ ఎంగేజ్‌మెంట్ ప్రాజెక్టు'ను చేపట్టామని వీసీ తెలిపారు. దీనిలో భాగంగా నగరంలోని 33 మురికివాడల్లో విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం వలంటీర్లు అవగాహన కార్యక్రమాలను చేపట్టారన్నారు. యూనిసెఫ్ అందించిన పోస్టర్లు, ఉపకరణాలను ఉపయోగిస్తూ వలంటీర్లు 7196 గృహాలలో 24,863 మందికి అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును స్వీకరిస్తూ టీకా మహోత్సవ్‌లో భాగంగా వాక్సినేషన్ ఆవశ్యకతను తెలియజేసే అవగాహన కార్యక్రమాలను నగరంలో నిర్వహించామన్నారు.
విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వర్సిటీ క్యాంపస్‌లోని ఉద్యోగులను వాక్సినేషన్ చేసుకోవాలని సూచించారని తెలిపారు. అదే విధంగా విశ్వవిద్యాలయం ఉద్యోగులకు 3 వేల డోసుల కోవిషీల్డ్ వాక్సీన్ మంజూరయినట్లు తమకు సమాచారం వచ్చిందని గవర్నర్‌కు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సతీష్ చంద్ర, వివిధ విశ్వవిద్యాలయాల అధికారులు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రా రెడ్డి, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొని ప్రసంగించార



# పారదర్శకంగా టెండర్ల నిర్వహణ ప్రక్రియ

## - నాణ్యతలకు అత్యధిక ప్రాధాన్యం కల్పన - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, మే**

పారదర్శకంగా టెండర్ల నిర్వహణ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. గురువారం వర్సిటీ హాస్టల్స్‌కు సంబంధించిన వివిధ వస్తువులు సరఫరా, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వస్తువులకు సంబంధించిన టెండర్లను ఖరారు చేశారు. పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన టెండర్ల ప్రక్రియలో విద్యార్థులకు సైతం అవకాశం కల్పించారు. వారి సమక్షంలో ఇ టెండర్లను ఖరారు చేశారు. టెండర్ వేసిన వారిని, విద్యార్థులను, సంబంధిత చీఫ్ వార్డెన్లతో వీసీ సమావేశం నిర్వహించారు. వస్తువుల నాణ్యతలో రాజీ పడరాదన్నారు. విద్యార్థులకు అవసరమైన ఆహార పదార్థాలు సకాలంలో, పూర్తి నాణ్యతతో అందించాలని టెండరు దారులకు స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య ఎదురైన తమ దృష్టికి తీసుకురావాలన్నారు. హాస్టల్స్ నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలను ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు.

# మేధోహక్కుల పరిరక్షణతో జ్ఞాన సమాజాన్ని నిర్మించాలి

## -ఐపిఆర్ చట్టాలపై అవగాహన అవసరం - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, మే**

మేధోహక్కుల పరిరక్షణతో జ్ఞాన సమాజాన్ని నిర్మించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులతో ఆయన సమావేశమయ్యారు. విశ్వవిద్యాలయం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు నూతన ఆవిష్కరణలు జరిపి మేధోహక్కులను ధరఖాస్తు చేయాలన్నారు. ఈ దిశగా వీరికి అవసరమైన సంపూర్ణ సహకారాన్ని వర్సిటీ పరంగా అందించడం జరుగుతుందన్నారు. వర్సిటీలో నెలకొల్పిన ఐపిఆర్ చెయిర్ దీనికి ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ ఐపిఆర్‌కు పొందడం, మేధో హక్కులను పరిరక్షించడం, వాణిజ్య పరంగా మలచడం ఎంతో అవసరమన్నారు. నత్యవ, నూతనత్వం, ఆవిష్కరణలకు ఐపిఆర్‌లు లభిస్తాయన్నారు. దీనిపై విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. పేటెంట్‌లు సాధించే విధంగా సహకారం అందించడానికి ప్రత్యేకంగా ఐపిఆర్ పాలసీని తీర్చిదిద్దామన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఎస్.సుమిత్ర, ఎస్.కె భట్టి, ఇన్నోవేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, డీన్ ఏ.భుజంగ రావు, ఎన్.కిషోర్ బాబు, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ న్యాయ కళాశాలకు ఏపీలో నెంబర్ వన్ స్థానం

**ఏయూన్యూస్, మే** ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాల రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానాన్ని నిలుపుకుంది. జాతీయ స్థాయిలో గ్లోబల్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ సెంటర్-కాంపిటేషన్ సక్సస్ రివ్యూ మ్యాగజైన్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఏపీలో అత్యుత్తమ న్యాయ కళాశాలగా ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల నిలచింది. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సైతం అత్యుత్తమ స్థానాన్ని ఏయూ న్యాయ కళాశాల సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్యుల బృందాన్ని వీసీ అభినందించారు. విద్యార్థులను అత్యుత్తమ న్యాయ నిపుణులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. దీనిని ఏయూ న్యాయ కళాశాల సమర్ధవంతంగా నిర్వహిస్తోందన్నారు.



# దేశానికి విలువైన సంపదగా విద్యార్థులు నిలవాలి

## -భవిష్యత్ ఆవిష్కర్తలుగా, శాస్త్రవేత్తలుగా యువత నడవాలి

## -వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, మే** : దేశానికి విలువైన సంపదగా విద్యార్థులు నిలవాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో బహుమతులు సాధించిన నారాయణ విద్యా సంస్థల విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ ఆవిష్కర్తలుగా, శాస్త్రవేత్తలుగా యువత మారాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సమగ్ర వికాసం, అభివృద్ధి ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. విద్యయే విలువైన సంపద అని ముఖ్యమంత్రి అభిలషిస్తూ, విద్యారంగాన్ని ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. స్పేస్ రీసర్చ్ రంగంలో పాఠశాల స్థాయి నుంచి అడుగిడటం, ప్రాజెక్టులు తీర్చిదిద్దడం ఎంతో గర్వకారణమన్నారు. శాస్త్రీయ విజ్ఞానాన్ని ఆధారంగా చేసుకుని నూతన ఆవిష్కరణలు జరపాలన్నారు.

వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ మాట్లాడుతూ నూతన అంశలను, జ్ఞానాన్ని పొందాలనే తృష్ణను కలిగి ఉండాలన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల ఏజిఎం జి.రాజ్ కుమార్ , పాఠశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏయూ మాజీ వీసీ ఆచార్య వై.సి సింహాద్రి మృతి

## సంతాపం తెలిపిన వర్సిటీ అధికారులు

ఏయూన్యూస్, మే ; ంధ్రవిశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య వై.సి సింహాద్రి విశాఖలో ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం ఆచార్యునిగా ఆయన సుదీర్ఘ కాలం పనిచేశారు. వర్సిటీ 13వ ఉపకులపతిగా 2002 ఏప్రియల్ 3 నుంచి 2005 ఏప్రియల్ 2వ తేదీ వరకు పనిచేశారు. ఆయన హయాంలో విశ్వవిద్యాలయంలో అనేక సంస్కరణలకు నాంది పలికారు. క్రమశిక్షణకు, సమయ పాలనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఆయన మూడేళ్ల కాలంలో విశ్వవిద్యాలయాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో పాటు ప్రతిష్టాత్మక బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి, పాట్నా విశ్వవిద్యాలయానికి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాలకు ఆయన ఉపకులపతిగా సేవలు అందించారు. తన సమర్ధ నాయకత్వంతో దేశ వ్యాప్తంగా ఆయన పేరు గాంచారు. పదవీ విరమణ తరువాత సైతం ఆయన సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ సేవలు అందించారు. ఆచార్య వై.సి సింహాద్రి మృతికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దార్శినికత కలిగిన విద్యావేత్తను కోల్పోవడం విచారకరమన్నారు. ఆచార్య సింహాద్రి మృతికి ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



# వీసీతో సమావేశమైన శాసన సభ్యులు కంబాల జోగులు

**ఏయూన్యూస్, మే:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం వీరు వీసీ కార్యాలయంలో భేటీ అయ్యారు. వర్సిటీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల శాసన సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ వీసీ ప్రసాద రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి ఎమ్మెల్యే కళావతికి విశ్వవిద్యాలయ ప్రగతి, అభివృద్ధిని వీసీ ప్రసాద రెడ్డి వివరించారు. ప్రస్తుత ఆధునిక, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. వర్సిటీలో పారిశ్రామిక అనుసంధానం, సార్టప్ సెంటర్‌ల నిర్మాణాన్ని వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. దీంతో పాటు పారిశ్రామిక అనుసంధానికి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కళావతిని వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏయూ అధికారులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా యువత ఎదగాలి

## - ఆలోచనలు నుంచి ఆవిష్కరణలు జరపాలి - ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, మే** ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా యువతరం ఎదగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఐక్యరాజ్య సమితి నిర్వహించే హల్ట్ ప్రైజ్ పోటీలలో రీజినల్ స్థాయిలో ప్రతిభ చూపి రెండో మూడో దశకు ఎంపికైన విద్యార్ధులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆలోచనల నుంచి ఆవిష్కరణలు జరపాలని సూచించారు. తద్వారా యువత రాష్ట్రానికి, దేశానికి విలువైన సంపదగా మారుతారన్నారు. ఏయూలో ప్రారంభించే ఇంక్యుబేషన్ సెంటర్‌లో వర్సిటీ విద్యార్థులకు స్థానం కల్పిస్తామన్నారు. నూతన సంస్థలను నిర్వహించడానికి అవసరమై సీడ్ ఫండ్(నిధులను) సైతం వర్సిటీ నుంచి అందించడం జరుగుతుందన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశలకు చెందిన బి.ఎన్ సాత్విక్, సి. హెచ్ మణిరత్నం, జె.మినీష, జె.విజయ మోహన్ ఆన్‌లైన్ విధానంలో వియత్నాంలో జరిగిన రీజినల్ స్థాయి పోటీలలో ప్రధములుగా నిలచి మూడో దశకు అర్హత సాధించారు. వీరు తీర్చిదిద్దిన 'ఆక్వా ఫార్మింగ్ ఇండియా' స్టార్టప్ ఐడియా ఈ ఘనతను పొందింది. వీరు లండన్‌లో జరిగే మూడో దశ పోటీ ఏక్సలరేటర్ ప్రోగ్రామ్‌కు అర్హత సాధించారు. దీనిలో అర్హత సాధించిన వారు ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో జరిగే తుది పోటీలలో పాల్గొనే అవకాశం పొందుతారు.

అదే విధంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కె.కిషోర్, పి.మంజు శ్రీ, ఏ. వినీల్, టి. శ్రీ మయూర్‌లు కోల్‌కతాలో జరిగిన రీజినల్‌లో పాల్గొన్నారు. వీరు తీర్చిదిద్దిన సేవ్ యువర్ మీల్ స్టార్టప్ ఐడియా ప్రశంసలు అందుకుంది. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు,ఆచార్య వి.విజయలక్ష్మి, ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు పి.మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకునికి అరుదైన గౌరవం

**ఏయూన్యూస్, మే:**

ఆంధ్రవిశ్వవిద్యాలయం సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్‌కు అరుదైన గౌరవం లభించింది. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అప్లయిడ్ లింగ్విస్టిక్స్ భారతీయ సభ్యునిగా క్రిష్ణవీర్ అభిషేక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభిషేక్‌ను అభినందించారు. సభ్యత్వ పత్రాన్ని అభిషేక్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సబ్జెక్టులో లింగ్విస్టిక్స్ ప్రాధాన్యత, ప్రాముఖ్యత పెరుగుతోందన్నారు. అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యునిగా డాక్టర్ క్రిష్ణవీర్ అభిషేక్‌కు రీజినల్ కేంద్రాలను భారత్‌లో ఏర్పాటు చేయడానికి ఐఏఏఎల్ కోరింది.

# హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకునిగా ఎన్.ఏ.డి పాల్

**ఏయూన్యూస్, మే:**

ఆంధ్రవిశ్వవిద్యాలయం మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సంచాలకునిగా ఆచార్య ఎన్.ఏ.డి పాల్ నియమితులయ్యారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను ఆచార్య పాల్ స్వీకరించారు. గతంలో ఆచార్య పాల్ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తగా, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ శిక్షణ కేంద్రం సంచాలకునిగా, థియేటర్ ఆఫ్ ఆర్ట్స్ విభాగాధిపతిగా సేవలు అందించారు. గతంలో ఆచార్య ఎన్.ఏ.డి పాల్ జాతీయ సేవా పథకంలో అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం నుంచి మూడు పర్యాయాలు ఉత్తమ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా రాష్ట్రపతి నుంచి ప్రత్యేక పురస్కారాలను అందుకున్నారు. గురువారం ఉదయం ఆచార్య ఎన్.ఏ.డి పాల్ హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకునిగా బాధ్యతలను స్వీకరించారు.



# ఏయూ దూరవిద్య ప్రవేశాలు ప్రారంభం

**ఏయూన్యూస్, మే :**

ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డిగ్రీ ప్రవేశాలు ప్రారంభించినట్లు సంచాలకులు ఆచార్య కె. విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీఏ, బీకాం కోర్సులతో పాటు ఆరు నెలల కాలవ్యవధి కలిగిన కంప్యూటర్ సర్టిఫికెట్, ఆఫీస్ ఆటోమేష న్-అకౌంటింగ్, ఆఫీస్ ఆటోమేషన్- మల్టీమీ డియా టెక్నాలజీస్, ఆఫీస్ ఆటోమేషన్- ఇంట ర్నెట్ టెక్నాలజీ కోర్సులను అందించడం జరుగుతుందన్నారు. రూ.200 అపరాధ రుసుముతో ఈ నెల 29వ తేదీ వరకు దరఖాస్తులను స్వీక రిస్తామన్నారు. పూర్తి సమాచారాన్ని ఏయూ వెబ్సైట్ నుంచి 0891-2844162, 2844142 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



# గ్రంథాలయాధికారిగా వెంకటేశ్వర్లు

**ఏయూన్యూస్, మే :**

ఏయూ డాక్టర్ విఎస్ క్రిష్ణ గ్రంథాలయం లైబ్రేరియన్ గా ఏయూ కామర్స్ మేనేజ్మెంట్ విభాగం ఆచార్యులు పి. వెంకటేశ్వర్లు నియమితుల య్యారు. బుధవారం వర్సిటీ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను స్వీకరించారు. ఏయూ దూరవిద్య కేంద్రం దూరవిద్య కేంద్రం సంచాలకులుగా సోషల్ వర్క్ విభాగం ఆచార్యులు కె. విశ్వేస్వరరావు నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోన్ చేతులు మీదుగా ఉత్తర్వులను స్వీకరించారు.



# ఏయూ ప్రగతిలో పరిశ్రమలు భాగం కావాలి
## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, మే :**

ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతిలో పరిశ్రమల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఎల్ అండ్ టి సంస్థ ఉన్నతాధికారులతో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి, పరిశోధనలు తదితర అంశాలను వీసీ వివరించారు. ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్ రంగాలలో ఏయూ చేస్తున్న కృషిని తెలియజేశారు. రాంబిల్లి ఎల్ అండ్‌టి ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వి.ఆర్.కె రాజు, ఎస్‌బిసి పూర్వ ప్రాజెక్టు మేనేజర్ ప్రభాకర్, ఏయూ పాలక మండలి సభ్యులు కె.వి.ఎస్ ఆంజనేయ వర్మలు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయానికి తమ సంస్థ సామాజిక బాధ్యతగా అవసరమైన సహకారాన్ని అందిస్తామని ఎల్ అండ్ టి సంస్థ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను వర్సిటీ తరపున వీసీ సత్కరించారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422